17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 14 మార్చి 2024
పేజీలు : 11

# వికారాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13): జిల్లాలో ఎన్నికల నియమ, నిబంధనలు అమలులో ఉన్నందున ఎక్కడ కూడా వాల్ రైటింగ్, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఫ్లాగ్‌లు ఉండడానికి వీలు లేదని, మున్సిపాల్టి, గ్రామ పంచాయతీ పరిధిలో అన్నింటిని తొలగించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం టెలి కాన్ఫరెన్సు నిర్వహించి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటి, గ్రామ పంచాయతి పరిధిలో వాల్ రైటింగ్, పోస్టర్లు, ఫ్లెక్సీలు, ఫ్లాగ్లు ఎక్కడ కూడా ఉండరాదని, ఫీల్డ్ సిబ్బందిచే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. మిగతా 3లో

### పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

# సిద్ధంగా ఉండాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13)ః పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ లో భాగమైన అన్ని విభాగాల నోడల్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండి ఎలాంటి లోపాలు తలెత్తకుండా తమ ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది డేటా నమోదు పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల వారికి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు కావలసిన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలని, పోలింగ్ కేంద్రం బయట ఎన్ని పోలింగ్ కేంద్రాలకు సీసీ కెమెరాలు ఎలా ఏర్పాటు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. ఇవీఎం లు, ఎన్నికల సిబ్బంది రవాణాకు పటిష్ట ప్రణాళిక చేయాలన్నారు. వాహనాలకు జీపీఎస్ సిస్టం అమర్చి, వాటిని ట్రాక్ చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టి, వివిటిల ఏర్పాటుచేసి, శిక్షణ ఇవ్వాలన్నారు.క్లిష్టమైన పోలింగ్ బూతుల జాబితాను తయారు చేసి పోలీస్ బందోబస్తు పటిష్ట పరచాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ ఓటింగ్ కు గాను ఫారం 12 -డి ని ముందుగానే అవసరమైన ఓటర్లకు అందజేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలని, ప్రెస్ మీట్స్ నిర్వహణ, సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్ ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, నోడల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### చేవెళ్ల పార్లమెంట్...

# బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని

## అధికారికంగా ప్రకటించిన అధినేత కేసీఆర్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గం నుంచి పోటీచేసే తమ అభ్యర్థిని బీఆర్ఎస్ పార్టీ బుధవారం నాడు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా ప్రకటించారు. గతంలో ప్రస్తుత ఎంపీ రంజిత్‌రెడ్డిని ప్రకటించిన కేసీఆర్ ఆయన పోటీకి విముఖత వ్యక్తం చేయడంతో ప్రస్తుతం ఆ స్థానంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ కాసాని జ్ఞానేశ్వర్‌ను ప్రకటించారు. బీసీ (ముధిరాజ్) సామాజిక వర్గానికి చెందిన జ్ఞానేశ్వర్ అభ్యర్థిత్వంపై చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి వచ్చే వికారాబాద్‌లోని మూడు నియోజక వర్గాల నేతలు, రంగారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నేతలతో సుదీర్ఘ మంతనాలు చేసిన తర్వాతనే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా

- భారీ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు, వెంచర్ కూల్చివేతలు

-చీర్యాలలో 51 అక్రమ ఇంటి నిర్మాణాలు నెలమట్టం చేసిన అధికారులు -నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణాలు జరిపితే చర్యలు కఠినం... డిపిఓ కె వెంకయ్య

- పంచాయితీ కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీపై కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, కేసు నమోదు



కీసర,మేజర్‌న్యూస్ః చీర్యాల్ గ్రామంలో నిబంధనలకు విరుధంగా వెలిసిన అక్రమ నిర్మాణాలపై పంచాయతి రాజ్, రెవన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా ఉక్కుపాదం మోపారు. తెల్లవారుజామున 5గంటలకు కూల్చివేతల కార్యక్రమంను ఓ ప్రణాళిక ప్రకారం అధికారులు గట్టి పోలీస్ బందోబస్తుతో అధికారులు బరిలోకి దిగారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులకు ఏం జరుగుతుంది తెలుసుకునే ప్రయత్నం చేసేలోపే పదుల సంఖ్యలో ఇండ్లను జెసీబీతో కూల్చివేశారు. మిగతా 5లో

# ఎన్నికల విధులను...పారదర్శకంగా నిర్వహించాలి

- ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి
- నిఘా బృందాలకు జిల్లా అదనపు కలెక్టర్ దిశానిర్దేశం





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 13) :

ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాల అధికారులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. మిగతా 2లో

# విద్యార్థులు శ్రద్ధతో చదివి అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చాలి

## కొందుర్గు వైస్ఎంపిపి రాజేష్ పటేల్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 13 ) : విద్యార్థులు శ్రద్ధగా చదివి అన్ని రంగాలలో ప్రతిభ కనబర్చాలని వైస్ఎంపిపి రాజేష్ పటేల్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో బాలికల ప్రాథమికొన్నత పాఠశాలలో వర్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. విలువలతో కూడిన మంచి క్రమ శిక్షణ అలవడుతుందని తెలపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. విద్యాతోపాటు క్రీడలలో రాణించాలని వివరించారు. పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు, జానపద గేయాలు, ఉపన్యాసా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకట్రెడ్డి, ఉపాధ్యాయులు ఉషశ్రీ,శివలింగమ్మ, శేఖర్, నర్సింహులు, ప్రేమ్కుమార్, పెద్ది శ్రీనివాస్, సుదాకర్గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# అంగరంగ వైభవంగా రామలింగేశ్వర స్వామి సన్నిధిలో బండలాగుడు జాతర విజయవంతం

**- కనుల పండుగగా రైతు సంబరాలు - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి,**

**-ఆహ్వానించిన దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల నరసింహులు గౌడ్**



కేశంపేట్ మేనేజర్ న్యూస్ (మార్చ్ 13): అంగరంగ వైభవంగా గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు ఎద్దులతో బండలాగుడు కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ , దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల నరసింహులు గౌడ్, జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ,శ్యామ్ సుందర్ రెడ్డి మండల అధ్యక్షులు గూడా వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ ,మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, కోడూరురాములు భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి సురేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగమోని యాదయ్య, కేశంపేట మాజీ జెడ్ పి టి సి పల్లె నర్సింగరావు, జి వెంకట్ నారాయణ రెడ్డి శశివర్ధన్ రెడ్డి లింగం,నర్సింలు గౌడ్,శ్రీను,నర్సింహ, శ్రీశైలం, నాగిరెడ్డి కాగునూరు లింగం, గోపని భీమయ్య కోడూర్ రాములు,ఎంపీటీసీ రమాదేవి కోటేశ్వర్,రవీందర్ గౌడ్,జయమ్మ,లక్ష్మమ్మ కేశంపేత్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వన్నవడ మనోహర్ కుమార్ ఏ ప్రకాష్ గౌడ్, రింగరావుపల్లి యాదయ్య, బి శేఖర్, భజన భక్తులు ,పోలీస్ సిబ్బంది, శతాబ్ది ఎండి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో పారిశుద్ధ్యంపై చర్యలేవి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్13):రంజాన్ మాసంలో పారిశుద్ధ్యం పై అధికారులు శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ముస్లిం సోదరులు.జల్ పల్లి మున్సిపాలిటీ 22వ వార్డు వాదియే ముస్తఫా రహదారులపై చెత్త చెదారం, మురికి కాలువలు దర్శనమిస్తున్నాయని చింతిస్తున్నారు.పవిత్ర మాసంలో రోజా ఉండే ముస్లింలు కాలనీలలో ప్రయాణం చేయాలంటే ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు.వీధులలో మురికి నీటిని,చెత్త తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల మర్మమేమిటో అర్థం కావడం లేదని అంటున్నారు.రంజాన్ మాసంలో రహదారులలో మురికి కాలువలను, చెత్తాచెదారాలు పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ అధికారులకు లేదా అని ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి ఫోన్ చేసిన స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వాదియే ముస్తఫా లోని ప్రజలు.ఇకనైనా అధికారులు స్పందించి రంజాన్ మాసంలో రహదారులలో ఉన్న డ్రైనేజీ సమస్య, చెత్తాచెదారులు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు జల్ పల్లి ముస్లిం సోదరులు.



# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

షాద్నగర్, మేజర్ న్యూస్ (మార్చి 13) : షాద్నగర్ కోర్టు ఆవరణలో గురు, శుక్ర, శనివారాల్లో నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జీ రాజ్యలక్ష్మి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా నిలిచిపోయిన లోక్ అదాలత్ స్పెషల్ ఆఫీసర్గా విశ్రాంత జిల్లా న్యాయమూర్తి రవీంద్రసింగ్, సభ్యులుగా న్యాయవాది సీహెచ్ శ్రీనివాసమూర్తి వ్యవహరిస్తున్నారని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీజేఎంసీలో లక్ష్మీ గణపతి ఆలయంలో ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ హైదర్షాకోట్ శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నవీన్కుమార్రెడ్డి, శేఖర్రెడ్డి, జనార్ధన్, విష్ణు, పాండు, శంకర్రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను హైదర్షాకోట్లోని కస్తూర్బా ట్రస్ట్లో నిర్వహించుకున్నారు. పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా కస్తూర్బా ట్రస్ట్లోని అనాధలకు వృద్దులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలపల్లి కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా పలు రాజకీయ నాయకులు కార్పోరేషన్ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను...పారదర్శకంగా నిర్వహించాలి

***మొదటిపేజీ తరువాయి...*** ఆయా పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో నిఘా బృందాలు సమర్ధవంతంగా, నిబద్దతతో తమ బాధ్యత నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. తమ పట్ల వివక్షను ప్రదర్శించారనే ఫిర్యాదులు రాకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా బృందాల దృష్టిని మళ్లించేందుకు పలువురు చేసే తప్పుడు ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వాటిపై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళిపై నిఘా బృందాలు అనునిత్యం 24 గంటలు నిఘా ఉంచాలని, ఈ మేరకు పూర్తి స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పీ.టీ.జీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పనితీరును కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, నిబంధనలకు అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ముఖ్యంగా తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రీతిలో పంచనామా నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని అన్నారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన రేట్ కార్డును అనుసరిస్తూ లెక్కింపు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో డిఆర్ఓ సంగీత, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ఎం.సి.సి నోడల్ అధికారి సిపిఓ సౌమ్య, సంబంధిత టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కార్మికుల వినతి**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 13) : మధ్యాహ్నం భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఏలమోని స్వప్న డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికుల వేతనాలు, బిల్లులు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన కరువైందని విమర్శించారు. గత నెల 28న కలెక్టర్ కార్యాలయం ముట్టడి సందర్భంగా రెండు మూడు రోజుల్లో వేతనాలు బిల్లులు ఇస్తామని చెప్పారని, కానీ నెలలు గడుస్తున్న బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు సామాజికంగా బడుగు బలహీన బడిన కులాలకు చెందినవారని, మధ్యాహ్న భోజన కార్మికుల పథకం 2002లో వచ్చిందని, 2009 సంవత్సరం నుండి ఒక వెయ్యి రూపాయల వేతనం ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న 5 నెలల బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2023 జులై లో 2000 వేలు రూపాయలు పెంచారని, కానీ అవి కూడా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సకాలంలో బిల్లులు రాక జీతాలు అందక కార్మికుల ఇండ్లు గడవడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. అప్పు చేసి ఉన్న బంగారం తాకట్టు పెట్టి కిరాణా షాప్ లో కిరాణా సమాండ్లు తేవాల్సి వస్తుందని చెప్పారు. ఇంకా 6 నెలలు కిరాణా షాప్ లో కిరాణా సమాండ్ల డబ్బులు బాకీ ఉన్నామని చెప్పారు. ఇంకా ఉద్దెర ఇవ్వడం లేదని అన్నారు. మేము ఎట్లా స్కూల్ లో అన్నం ఎలా వడ్డించాలని ప్రశ్నించారు. 4 నెలలు వేతనాలు రావలిసి ఉందని, 5 నెలల పెండింగ్ బిల్లులు ఇవ్వాలన్నారు. 3 నెలల బ్రేక్ ఫాస్ట్ బిల్లులు ఇవ్వాలని గుర్తు చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో మధ్యాహ్నం భోజన కార్మికులు, ఉన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

**▶▶ జై భీమ్ యూత్ అధ్యక్షులు భరత్ అందజేత**

**▶▶ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 13), యాచారం మండల పరిధిలో నందివనపర్తి లో జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్ అందజేశామని యూత్ అధ్యక్షుడు భూపతి భరత్ తెలిపారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ..... ముందుగా విద్యార్థులకి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని, విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి, ఉండాలని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని విద్యార్థి భవిష్యత్తుకు పునాది ఈ పదవ తరగతి అని జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతామని విద్యార్థులందరూ



పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు పక్కన పెట్టి చదువుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే విద్యార్థులకు యూత్ నుండి ప్యాడ్లు పంపిణీకై సహకరించిన మరాటి యాదయ్య కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జై భీం యూత్ కు ఉపాధ్యాయులు,విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషన్ నాయక్, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, జై భీమ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 13): మొట్టమొదటి తెలుగు కవయిత్రి మొల్లమాంబ 584 జయంతి వేడుకలు కందుకూరులో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బుధవారం శాలివాహన మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి రవి అధ్యక్షతన జయంతి కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు జాపాల సుధాకర్, కాసుల సురేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మొల్ల విగ్రహానికి పూలమాలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు అభ్యుదయ భావాలు కలిగిన మాతృమూర్తి ,స్త్రీకి విద్య అవసరం లేదన్న నాడు తన కలంతో విజయ నగర సామ్రాజ్యానికి చెందిన ప్రముఖ కవులు, ఆస్థాన పండితుల సమక్షంలో సంస్కృతంలో ఉన్న వాల్మీకి రామాయణాన్ని తెలుగులో సరళంగా అనువాదం చేసి ప్రశంసలు పొందిందని పేర్కొన్నారు. రవి మాట్లాడుతూ... మొల్లమాంబ 15 వ శతాబ్దంలో సంస్కృత రామాయణాన్ని తెలుగులోని అనువదించి ఐదురోజుల్లోనే అందరికి అర్థమయ్యే విధంగా సరళంగా రాసారని అన్నారు. కుమ్మరులు సంఘటితంగా విద్య, ఆర్థిక, సమాజిక, రాజకీయ రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షుడు బాలయ్య, ప్రధానకార్యదర్శి ఆలూరి జంగయ్య, కార్యదర్శులు రమేష్, శేరిగూడె రాజు, ఉపాధ్యక్షులు కుమ్మరి సురేష్, జాపాల ఈశ్వర్, జాపాల శివ, కోశాధికారి కుమ్మరి లింగం, శాలివాహన యూత్ ప్రెసిడెంట్ ఎగిరిశెట్టి నరేష్, బాలమణి, ఎగిరిశెట్టి రాజు, పెద్ద రాజు,శంకర్, కుమ్మరి గణేష్, సుదర్శన్, కుమ్మరి కృష్ణయ్య, విలేఖర్ ఆలూరి గణేష్, ఆంజనేయులు, కుమ్మరి సుభాష్, కుమ్మరి అంజయ్య మహేశ్వరం మండల అధ్యక్షుడు మాడుగుల రాజు, మండల శాలివాహన సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ చేనేత విభాగం అధ్యక్షులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (వ ార్చ్ 13): రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం, తెలంగాణ చరిత్రలో తొలి సారి పద్మశాలి జాతి చైతన్యం, ఉన్నతి కోసం ప్రత్యేకంగా పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు తెలంగాణ చేనేత కాంగ్రెస్ పార్టీ విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ నేత,స్టేట్ జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్ నేత,రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మసున రవికుమార్ నేత. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పద్మశాలీయుల చిరకాల కోరిక తెలంగాణ చరిత్రలో తొలిసారి జరిగిందన్నారు.పద్మశాలి జాతి ఉన్నతి కోసం ప్రత్యేకంగా పద్మశాలి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పున్న రామలింగం నేత, పీర్ల పురుషోత్తం నేత, మచ్చ వరలక్ష్మి నేత, సత్య సాయి బాబా నేత, బాలే ప్రవీణ్ నేత, దత్తాత్రేయ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏలే నరేందర్ నేత, అశోక్ నేత, కర్నాటి లింగయ్య నేత, మురళీధర్ నేత,భోగ జగదీష్ నేత తదితరులు పాల్గొన్నారు.

## టిబి మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 13 ) టిబి మహమారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిబి జిల్లా వ్యాధి నిరోధక అధికారి అరుణ కుమారి అన్నారు. ఆమనగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తనిఖీ చేశారు.

టిబి వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారికి సకాలంలో మందుల సరఫరా విషయమై వైద్య సిబ్బంది వైద్యులకు తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. టిబి మహమ్మారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. టీభీ వ్యాధిగ్రస్తులు మందులు సకాలంలో తీసుకొని టీబీ వ్యాధిని పూర్తిగా అరికట్టుల నిఆమె సూచించారు . వైద్యాధికారి డాక్టర్ పరీక్షిత్త్ నరేంద్ర టిబి సూపర్వైజర్ విజయ్ కుమార్.తదితరులు ఉన్నారు.

## నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎంపీడీవో నరేందర్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 13): మండల పరిధిలో చౌదర్పల్లిలో తాగునీరు సమస్య వెంటనే పరిష్కరించాలని యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి గ్రామ సెక్రెటరీ కి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని వాటర్ పైప్ లైన్లు మరమ్మతులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి కొరత లేకుండా చూడాలని సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ తో పాటు కారోబార్. సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడు ఎడ్ల ఉదయ్ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 13): మండ లంలోని కందు కూరు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ప్రకటించారు. మంగళవారం ఎన్నికల అధికారి అబ్దుల్ ఖాదీర్ నూతన కమిటీ ప్రకటించారు. అధ్య క్షులుగా ఎడ్ల ఉదయ్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు ఎడ్ల లింగయ్య ముదిరాజ్, కార్యదర్శి ఎడ్ల శ్రీని వాస్‌లను ఎన్ను కున్నారు. కమిటీలో 6 మంది డైరెక్టర్లగా ఎడ్ల కృష్ణయ్య ముదిరాజ్, ఎడ్ల రవిందర్ ముదిరాజ్, ఎడ్ల నర్సింహ ముదిరాజ్, మీగడి లక్ష్మయ్య ముదిరాజ్, ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, భాషమోని వెంకటయ్య ముదిరాజ్‌లను ప్రకటించారు.

# అక్రమ నిర్మాణాలపై కొరడా

- భారీ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు, వెంచర్ కూల్చివేతలు
- చీర్యాలలో 51అక్రమఇంటి నిర్మాణాలు నెలమట్టం చేసిన అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణాలు జరిపితే చర్యలు కఠినం... : డిపిఓ కె వెంకయ్య
- పంచాయితీ కార్యదర్శుల సంతకాలు ఫోర్జరీపై కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, కేసు నమోదు.



చీర్యాల్ గ్రామంలో అక్రమంగా వెలిసిన ఇండ్లు



కీసర,మేజర్‌న్యూస్ః చీర్యాల్ గ్రామంలో నిబంధనలకు విరుధంగా వెలిసిన అక్రమ నిర్మాణాలపై పంచాయతి రాజ్, రెవన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా ఉక్కుపాదం మోపారు. తెల్లవారుజామున 5గంటలకు కూల్చివేతల కార్యక్రమంను ఓ ప్రణాళిక ప్రకారం అధికారులు గట్టీ పోలీస్ బందోబస్తుతో అధికారులు బరిలోకి దిగారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులకు ఏం జరుగుతుంది తెలుసుకునే ప్రయత్నం చేసేలోపే పదుల సంఖ్యలో ఇండ్లను జెసీబీతో కూల్చివేశారు. స్థానిక పోలీసులు, రిజర్వ్ పోలీస్, సిఆర్‌పిఎఫ్ ప్రత్యేక బలగాలు సుమారు 150మందితో చీర్యాల్ గ్రామంకు వచ్చిన డిపివో కె.వెంకయ్య, డిఎల్‌పివో సాంబిరెడ్డి. కీసర తహల్దార్ ఆశోక్‌కుమార్ అధికార బృందం ఏకకాలంలో ఎంచుకున్న టార్గెట్‌ను పకడ్బందిగా పూర్తిచేశారు.

**కూల్చివేతలు వివరాలు....**

కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో భారీగా వెలసిన అక్రమ నిర్మాణాలను బుధవారం కూల్చి వేశారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్ అధికారులు, తహసీల్దార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 150 మంది పోలీస్ బలగాల మధ్య చీర్యాల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 221, 222, 334, 335, 337లలో ప్రభుత్వ భూమి చీర్యాల పెద్ద చెరువులోని ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌లో 11 ఇండ్లు, గ్రామ పంచాయతీ పర్మిషన్ తీసుకోకుండా నిర్మించిన 40 ఇండ్లను, ఔటర్ రింగ్ రోడ్ కు ఆనుకొని ఉన్న సర్వే నెం. 101, 102లలో నూతనంగా ఏర్పాటు వెంచర్ లలో ప్రహరీలను పూర్తిగా నెలమట్టం చేశారు. తెల్లవారు జామున 5 గంటలకు ప్రారంభమైన కూల్చివేతలు 12 గంటల వరకు కొనసాగాయి.



**నిబంధనలకు అతిక్రమిస్తే చర్యలు కఠినం...**

**డిపివో వెంకయ్య, కీసర తహశీల్దార్ ఆశోక్‌కుమార్ లు**

కీసర మండలంలోని చీర్యాల్, గోధుమకుంట, కీసర గ్రామాల్లో ఇష్టారాజ్యంగా ప్రభుత్వ నిబంధనలకు తుంగలో తొక్కుతూ అక్రమ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని డిపివో వెంకయ్య తెలియజేశారు. మొన్నటివరకు కొనసాగిన పంచాయతి పాలకవర్గంలో గ్రామాల్లో అనేక అక్రమాలకు పాల్పడిందని ఏకంగా పంచాయతిలో విధులు నిర్వహించి వెళ్లిన కార్యదర్శుల సంతకాలను, స్టాంపులు సైతం ఫోర్జరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. చీర్యాల్‌లోని పలువురు భవన కోనుగోళ్లు దారులకు తప్పుడు డాకుమెంట్లు సృష్టించి అమాయక ప్రజలను మోసం చేసారని గుర్తించి వారిపై చర్యలు తీసుకునేందుకు కీసర పోలీస్ స్టేషన్ లో సైతం కార్యదర్శి నారాయణగౌడ్ ఫిర్యాదు చేశారని ఎఫ్ఐఆర్ కూడా అయ్యిందన్నారు. త్వరలో పూర్తి వివరాలు సేకరించి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన 11ఇండ్ల నిర్మాణాలను గుర్తించి కూల్చివేశామని వాటిపై తిరిగి నిర్మాణాలు ఎవరైనా జరిపితే ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించబోవని తహశీల్దార్ ఆశోక్‌కుమార్, ఇరిగేషన్ ఎఈ ప్రశాంత్ హెచ్చరించారు. గతంలో చీర్యాల గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసిన మాజీ సర్పంచ్, సెక్రటరీలతో పాటు సంబంధిత అధికారుల ఆస్తులపై విచారణ జరుపుతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కీసర ఎంపివో వినుత్న, పంచాయతి కార్యదర్శులు నారాయణగౌడ్, గంగయ్య, తిరుపతిరెడ్డి, బిల్ కలెక్టర్లు, ఎస్ఐలు హరిహరన్, మధు, ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా వెలిసిన వెంచర్‌ను తొలగిస్తున్న అధికారులు.



## స్థానిక కమిటీ సభ్యులకు సమాచారం లేకుండా పార్టీలోకి చేరికలు

### – అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 13) : మున్సిపాలిటీ కమిటీ సభ్యులకు సమాచారం లేకుండా ఇతర పార్టీ నాయకులను పార్టీలోకి చేర్చుకునే విధంగా సన్యాహకాలు చేయడం ఏమిటని కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని తన వ్యక్తిగత కార్యలయంలో బుధవారం పార్టీ కమిటీ సభ్యులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన తమను విస్మరించి పెద్ద నాయకులు ఇతర పార్టీల నుండి వస్తున్న వారిని చేర్చుకోవడం సరైనది కాదని, క్షేత్ర స్థాయిలో కార్యకర్తల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకవెళ్ళే విధంగా జిల్లా, రాష్ట్ర నాయకులు చూడాలని అన్నారు. కబ్జా ఆరోపణలు ఎదుర్కోంటున్న సహకార సంఘం వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి అతని అనుచరులను చేర్చుకోవడానికి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఏమిటని మండిపడ్డారు. ఇలాంటి నిర్ణాయాలు భవిష్యత్తుకు మంచివి కావని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, యూత్ ఇన్‌చార్జీ బద్దం మల్లికార్జున్ రెడ్డి, మున్సిపాలిటీ రెండవ వార్డు అధ్యక్షుడు పోలగోని సహదేవ్ గౌడ్, నాయకులు పోలగోని లక్ష్మణ్ గౌడ్, పత్తెపు పోశేట్టి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన అధికారులకు ఆత్మీయ సత్కారం



బదిలీ అయిన అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13)ః ఇటీవల మేడ్చల్ జిల్లా నుంచి కొంత మంది అధికారులు ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లారు. అందులో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిని పద్మజారాణి, జిల్లా పరిషత్ సీ.ఈ.వో దేవసహాయం, డి.ఎల్.పి.వో స్మితలు ఉన్నారు. వీరికి బుధవారం జిల్లాలోని పంచాయతీ శాఖ సిబ్బంది సత్కారం చేశారు. జిల్లాలో వారు చేసిన సేవలను కొనియాడారు.

## వివాహిత ఆచూకీ లభ్యం : ఎస్ఐ విట్టల్ రెడ్డి



అదృశ్యమైన శిరిష

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 13)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్మకన్య గ్రామానికి చెందిన శిరీష అను వివాహిత అదృశ్యమైనట్లు భర్త ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఆమె ఆచూకీ తెలియడంతో పోలీసులు హైదరాబాద్ నుండి ఆమెను కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు. ఫిర్యాదు చేసిన భర్త వారి కుటుంబ సభ్యులను పిలిపించి సంజాయించారు. అయినా అమ్మాయి వినకపోవడంతో ఆమెను సఖి సెంటర్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు

- మండల పశు వైద్యాధికారి కే.గీత



టీకాలు ఇస్తున్న పశు వైద్యులు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః పశువుల రోగాల బారిన పడకుండా వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి కే గీత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఎంకేతల గ్రామంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఈనెల 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు పశుపోషకులు టీకాలు వేయించి తమ పశువులను వ్యాధులనుండి కాపాడుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరామహరి, జూనియర్ పశువైద్య అధికారి జె వి ఓ పశు వైద్య సిబ్బంది మౌనేశ్వర్ మైత్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః దోమ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలి రామచంద్రారెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ వివిధ మండలల కాంగ్రెస్ నాయకులుగ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల అభివృద్ధి సంక్షేమం కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు పట్లహర్షం

**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్లయాదగిరి ముదిరాజ్**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, ముదిరాజుల అభివృద్ధికి, సంక్షేమానికి, మేలు జరిగేలా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసు కోవడం ఎంతో సంతోషంగా ఉందని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజుల సంక్షేమం కోసం, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ముదిరాజుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రాలేదని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ కార్పొరేషన్ తో పాటు మరో 15 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి యాదగిరిముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజుల సంక్షేమం, అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజులందరూ అండగా నిలబడాలని కోరారు. రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజ్ అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధి కోసం, ఆర్థికంగ, సామాజికంగ ఎదగడానికి, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ముదిరాజ్‌లకు ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లు అన్ని రంగాలల్లో ముందుండాలని, స్వాతంత్రం వచ్చి డెబ్బై ఐదు సంవత్సరాలైన బీసీలు ముఖ్యంగా ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, వెనక బడి పోయారని వారికీ ఆర్థిక సహకారం, ఇతర అవసరాలు కోసం ఈ కార్పొరేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించాలి

**జల్‌పల్లి అభివృద్ధికి సహకరించాలి : కమిషనర్ వాణి రెడ్డి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్13):జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి జల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి.మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వ్యాపార,ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని తెలిపారు.పన్నులు ఎగ్గొట్టే వారిపై మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మార్చి 31 లోగా పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఇంటి పన్నుల విషయంలో ఎలాంటి తప్పులు ఉన్న సరిచేయుటకు వారంలో ఆది,మంగళ,గురువారం రోజులలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు.జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వాణి రెడ్డి కోరారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ సహకరించింది

**బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా**



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 13): గత రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయమని ఎన్నిసార్లు విన్నపాలు చేసిన పెడచెవిన పెట్టిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం యావత్ ఆర్యవైశ్యులకు హర్షణియమైన సంఘటన అని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాసు గుప్తా అన్నారు. బుధవారం నాడు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు..... ఎంతోమంది ఉన్న రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గత ప్రభుత్వాలకు ఎన్నోసార్లు కార్పొరేషన్ కొరకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని, రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త చేసిన విన్నపాన్ని మన్నించి కార్పొరేషన్ ను ప్రకటించినందుకు యువ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ తరపున బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే అహర్నిశలు కార్పొరేషన్ కోసం పోరాడిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి బిలకంటి కిరణ్ కుమార్ గుప్తా విచ్చేసి పాలాభిషేకం చేశారు. మండల సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్తా, యువజన సంఘం అధ్యక్షులు బుగ్గారపు ఆంజనేయులు గుప్తా, బడంగ్పేట్ నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తూనుపులూరి శ్రీనివాసు గుప్తా, మీర్పేట్ అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ గుప్తా, అన్ని వైశ్య సంఘాల కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని శ్రీనివాస గుప్తా అన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో ఈ నెల 26న మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పండుగను పురస్కరించుకొని బుదవారంగ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర రాష్ట్ర అధ్యాక్షులు జి సుధాకర్, బీఎస్పీ నాయకులు కానుగ జంగయ్య, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, కటికల శేఖర్ యాదవ్, గొడిగె వెంకటయ్య, ఎమ్మార్పీస్ మండల నాయకులు పోతుగంటి కృష్ణ, కుమార్, కిరణ్ పులే, రాజు, మీసాల మధు, బంగరిగల్ల ప్రవీణ్ కుమార్, ముసిలి కుమార్, మైసగల్ల అనిల్, మంద గణేష్, యాదగిరి రెడ్డి, యాదగిరి, ముసిలి మల్లేష్, దశరథ్, మనోహర్, అఖిల్, భరత్, జగదీష్, శివ, వంశీ, తేజ, అఖిల్, రవి, మధు, హరికుమర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్ వెంకటేశ్వర్లు గుప్తకు లయన్స్ క్లబ్ ఉత్తమ కార్యదర్శి అవార్డు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 13): కందుకూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ వెంకటేశ్వర్లు గుప్తకు ఉత్తమ కార్యదర్శి అవార్డు అందుకున్నారు. నగరంలో జరిగిన సమావేశంలో రీజియన్ చైర్మన్ లయన్ సాధు ప్రభాకర్‌రెడ్డి,లయన్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, జిల్లా వైస్ గవర్నర్ లయన్ డా.జి మహేంద్ర కుమార్‌రెడ్డి, కాన్ఫరెన్స్ చైర్మన్ లయన్ ఎస్.సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. బెస్ట్ యాయాబెటిక్ క్యాంప్స్, బెస్ట్ బ్లడ్ డొనేషన్ క్యాంప్స్,క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్, మీల్స్ ఆన్ వీల్స్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్ అవార్డులు కందుకూరు లయన్స్ క్లబ్ దక్కడంతో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రామన్ బాబు, మాజీ అధ్యక్షులు తాళ్ళ అంజయ్య, బీఆర్ రామ్‌రెడ్డి, ఐనవోలు రాంగోపాల్‌రెడ్డి, గడ్డం దీఫారెడ్డి ఉపాధ్యక్షులు జి.అమరేందర్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి,ఎండి.నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేఎంసీలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి**

**భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల నిర్వాహణకు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్‌ను భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా వారు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ జయంతిని ఏప్రిల్ 14 వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కార్పోరేషన్ అధికారులు ఈ మేరకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు డి.అరుణ్‌కుమార్, తలారి ప్రేమ్‌కుమార్, అంకం గోపాల్, మేడ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో...



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 13);సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో పై మీర్పేట్ పోలీస్ స్టేషన్లో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ మమత ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే రెండు రోజుల క్రితం మీర్పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో నమ్మించి మోసం చేశారని బిజెపి నుండి మేయర్ అభ్యర్థిగా భావించిన నీలా రవి నాయక్ తన వాట్సాప్ గ్రూపులో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ వీడియోలు పెట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తమ వీడియోలు వాట్సాప్ స్టేటస్ లో పెట్టడంపై భారత రాష్ట్ర సమితికి చెందిన కార్పొరేటర్లు ఆ పార్టీకి చెందిన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మీర్పేట్ పోలీస్ స్టేషన్లో నీలా రవి నాయక్ పై ఫిర్యాదు చేశారు.కార్పొరేటర్ మమతతో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్ల పై వీడియో క్రియేట్ చేసి వాట్సాప్ గ్రూపులలో సెండ్ చేస్తున్నారని తమ పరువుకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని, వారిపై చట్టపరియాంగా చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, ఏనుగుల అనిల్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, రేఖ లక్ష్మణ్,పద్మ అంజయ్య,నవీన్ గౌడ్, నాయకులు దీప్ లాల్ ల్ చౌహాన్, యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల ప్రాణాలు కాపాడడం మన భాద్యత

- డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్
- వైద్య సిబ్బందితో మాతృ మరణాలు,శిశు మరణాలపై రివ్యూ



మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి13)ః తల్లి,బిడ్డల ప్రాణాలు కాపాడడం మన బాధ్యత అని డిఎం హెచ్ఓ పల్వాన్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన డిఎంహెచ్ఓ కార్యాలయంలో మాతృ మరణాలు మరియు శిశు మరణాలు గురించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్‌లు,ఆశ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.అదే విధంగా జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గర్భ దారణ నుండి ప్రసవం వరకు ఏలాంటి ప్రమాదకర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి రెఫర్ చేయాలని తెలిపారు.అవసరం ఐతే పైస్థాయి



సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది.

ఆసుపత్రులకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. వైద్యుల సూచన ప్రకారం చికిత్స అందించి తల్లి, బిడ్డల ప్రాణాలు కాపాడడం మన భాద్యతని తెలిపారు.ఒక సంవత్సరం లోపు పిల్లల మరణాలు జరుగకుండా వైద్యులు మరియు సిబ్బంది జాగ్రత్తలు వహించాలని అన్నారు. పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు తప్పక ఇవ్వాలని ఆయన ఆదేశించారు.ఎండకాలంలో ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా అవగాహన కల్పించాలని, తలపై టోపీ లేదా గొడుగు వంటి వాటిని వాడి ఎండ నుండి రక్షణ పొందాలని, తరుచుగా నీరు త్రాగాలని, మధ్యాహ్నం ఎండలో తిరగరాదని ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్త పడేలా అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు ఎన్‌క్యూఎఎస్ నిబంధనల ప్రకారం ఉండాలని మెడికల్ ఆఫీసర్స్‌ను ఆదేశించారు.

# గులాబి పార్టీకి బైబై చెప్పనున్న కీసర ఎంపిపి మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ



కీసర,మేజర్‌న్యూస్ః గులాబి పార్టీలో చురుకుగా కొనసాగిన కీసర మండల ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ త్వరలోనే బిఆర్ఎస్ పార్టీకి బైబై చెప్పనున్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్న నేపధ్యంలో ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తుంది. మేడ్చల్ మాజీ మంత్రి, తాజా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వ్యవహార తీరుపై బిఆర్ఎస్ నేతల్లో అసహనం నెలకొంది. పార్టీలో ఎంత చురుకుగా ఉన్న సేవా కార్యక్రమాలు నిర్వహించిన తగిన గుర్తించి మల్లారెడ్డి ఇవ్వడం లేదని కనీసం ప్రోటోకల్‌ను పాటించకుండా అనేకమార్లు అవమానాలకు గురిచేసిన్నట్లు ఎంపిపి ఇందిరాలక్ష్మీనారాయణ అనేకసార్లు ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 10యేండ్లు బిఆర్ఎస్ పార్టీ అదికారంలో ఉన్న కనీసం మండలానికి నిధులు ఇవ్వలేని పరిస్థితిలో పాలన సాగిందని ఇవ్వని పరిణాలపై విరక్తి చెందిన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో బిఆర్ఎస్ శ్రేణులు ,బీజేపీ ,కాంగ్రెస్ పార్టీ ల వైపు చూస్తున్నారు. బిఆర్ఎస్‌ను బైబై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ త్వరలోనే వెళ్తున్నట్లు సమాచారం.

# కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ముదిరాజులు

- సీఎం స్పీకర్ చిత్రపటాలకు పాలాభిషేకం
- గత ప్రభుత్వాం ముదిరాజ్‌లకు అన్యాయం చేసింది
- నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 13 )ః ముదిరాజ్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి మండల ముదిరాజ్ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వికారాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్ కులస్తులకు అన్యాయం చేశాయని బీసీలలో సగభాగమైన ముదిరాజులను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత శాసనసభ



పాలాభిషేకం చేస్తున్న ముదిరాజ్ సంఘ నాయకులు

ఎన్నికల్లో కూడా ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండడం జరిగిందని రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కూడా ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ముదిరాజ్, సంగమేశ్వర్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్,చంద్రయ్య ముదిరాజ్,శివ ముదిరాజ్, నారాయణ ముదిరాజ్, సుభాష్ ముదిరాజ్,శంతప్ప ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ భారం తగ్గించాలి

- దోమ మండల బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు గోపాల్ గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెంచర్లు వేసినప్పుడు అవినీతి అధికారులు అలసత్వం ప్రదర్శించారు. వాటిని కొన్న ప్రజలు మాత్రం జరిమానాలు కట్టవలసిరావడం శోచనీయం అని బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకం ప్రకటించింది.నాలా చార్జీలు రోడ్డు వెడల్పు సామాజిక అవసరాలకు 10% భూమి లేకపోవడం వంటివాటికి భారీగా రుసుములు చెల్లించవలసి వుంటుంది. దాని ప్రకారం క్రమబద్ధీకరణ చేసుకోవాలంటే లక్షల్లో డబ్బులు వెచ్చించవలసి వస్తుంది. ఇది ప్రజలపై పెనుభారం అవుతుందనే ఆనాడు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడే కోవిడ్ మహమ్మారి రావడం వలన పెద్దగా ఉద్యమ రూపం దాల్చలేదు.ఆనాడు ప్రతిపక్షంలో వున్నటువంటి మీరందరు కూడా దానిని వ్యతిరేకించారు.ఇలాంటి ప్రజా వ్యతిరేకమైన ప్రభుత్వ విధానాలకు ప్రజల ఆగ్రహమే మీకు అధికారాన్ని కట్టబెట్టింది. సామాన్య ప్రజానీకానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షల పథకం అమలు చేయడం సంతోషించదగిన విషయం కానీ దీనితోపాటు ఎల్ఆర్ఎస్ భారం కూడా తగ్గించవలసిన అవసరమున్నది.కాబట్టి ప్రజలపై భారం తగ్గించేలా ఎల్ఆర్ఎస్ విధివిధానాలలో మార్పు తేవాల్సిందిగా కోరారు.

# వీరాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

- ఆలయ చైర్మన్‌గా పన్నాల శ్రీనివాస్ రెడ్డి



నూతన కమిటి సభ్యులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 13)ః

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పాల్గొని ఆలయ నూతన కమిటీ సభ్యులను శాలువా కప్పి సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ చైర్మన్‌గా పన్నాల శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లుగా నారోజు జంగాచారి,లోడె పవన్ కుమార్ గౌడ్, బార్ల నాగరాజు, ఎర్ర ఐలేష్ యాదవ్, కొల్తూరి కుమార్, ముదిగొండ మహేశ్వరి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ.. ఆలయ ప్రతిష్ఠను పెంచడానికి తమ వంతు కృషి చేస్తామని, పారదర్శకంగా పని చేసి, ప్రతి రూపాయి జమ, ఖర్చులను ప్రతినెల కమిటీ సభ్యులకు, భక్తులకు తెలిజేస్తామని తెలిపారు. ఆలయ పరిరక్షణ కోసం అంకితమవుతామని వారు ప్రమాణం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఆలయ భాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి యాదవ్, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,వంగేటి ప్రభాకర్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 15న చేవెళ్లకు మందకృష్ణ మాదిగ రాక

- ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా జరగబోయే పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్టు పార్టీ అనుబంధ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పి. ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుభాష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాల ఇన్చార్జులు ఆయా గ్రామాల కార్యకర్తలను చైతన్యం చేసి భారీగా జన సమీకరణ చేసే దిశగా చైతన్యపరచి 15న జరగబోయే మీటింగ్ ను విజయవంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, డి రమేష్ ,మండల ఇన్చార్జి , దారూర్ మండలి ఇన్చార్జి రాజు, జిల్లా నాయకులు కృష్ణ ఎమ్మెస్ ఎఫ్ నాయకులు శ్రీశైలం, పి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమయ్య, దేవయ్య, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన లింగాయత్‌లు : శివకుమార్



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ మహత్యులు పొన్నం ప్రభాకర్‌కి దోమ మండల వీరశైవుల తరపున ధన్యవాదాలు తెలిపిన దోమ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి శివ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరశైవులకు ఏదైనా న్యాయం జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభు త్వంలోనే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజ శేఖర్ రెడ్డి వీరశైవులను ఓసీ జాబితా నుండి బీసీలోకి మార్చడం జరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఈ కేవైసీ గ్యాస్ చేయించుకోవాలి : విష్ణువర్ధన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 13)ః గ్యాస్ తీసుకున్న వినియోధరులు ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ మా కార్యాలయానికి వచ్చి ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేసుకోవాలని దోమ ఎచ్ పి గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. దోమ మండలంలోని ప్రజలు ఈ కేవైసీనీ చేసుకొని గ్యాస్ వినియోగదారులు ఇంకెవరైనా మిగిలి ఉంటే ఈనెల 31 వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని దోమ మండల గ్యాస్ వినియోదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

# తాండూరుకు రేపు కెటిఆర్ రాక

● కార్యకర్తల సమావేశంలో పాల్గొననున్న కెటిఆర్



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 13): తాండూరు పట్టణానికి రేపు శుక్రవారం నాడు బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ రానున్నారు పట్టణంలోని పాత కుంటలో గల వినాయక కన్వెన్షన్ హాల్ లోఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశంలో చర్చించనున్నారు కెటి ఆర్‌తో పాటు చేవెళ్ల పార్లమెంట్ బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి కసాని జ్ఞానేశ్వర్ తదితరులు హాజరు కానున్నారు. ఇదిలా ఉండగా బిఅర్ఎస్ పార్టీలోని ముఖ్యంగా కెటిఆర్ తోనే ఎంతో సున్నితంగా ఉండే ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ప్యామిలీ ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ లో చేరిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సమావేశంలో కెటిఆర్ పట్నం ప్యామిలీ గురించి విమర్శలు గుప్పించే అవకాశం ఎంతగానో ఉంది. ఈ సమావేశానికి తాండూరు టౌన్‌తో పాటు సెగ్మెంట్ లోని వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నేతలు కార్యకర్తలు రానున్నట్లు పార్టీనేతలు పేర్కొన్నారు.

# బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి చొరవ

:డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని 15 వ వార్డు హైదర్‌షాకోట్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సింగీతం దశరథ్, లక్ష్మారెడ్డి, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 13) : గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు కోరారు. వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. గ్రామాల్లో మంచినీటి సరఫరా, వీధి దీపాలు, రహదారుల శుభ్రం, హరితహారం, పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డు, వైకుంఠదామం నిర్వహణ వంటి పనులను చేస్తున్నారని, కానీ వారికి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 7నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికుల ఇల్లు గడవడంలేదన్నారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్, సాయిబాబా, జంగయ్య, మల్లేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్ల మాంబ జయంతి వేడుకలు





శామీర్‌పేట, మేజర్‌న్యూస్ (మార్చి13): మొల్లమాంబ అడుగు జాడల్లో నడవాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్,షామిర్ పేట్ మండల బీఆరెస్ అధ్యక్షుడు సుదర్శన్‌లు అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో కుమ్మర సంఘం భవనం వద్ద బుధవారం శాలివాహన (కుమ్మర) సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అతుకూరి (కుమ్మర) మొల్లమాంబ 584వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శామీర్పేట మండల బిఆర్ఎస్ పార్టీ విలసాగరం సుదర్శన్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యూత్ జనరల్ సెక్రటరీ కలికోట బాలరాజ్ పాల్గొని కుమ్మర మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అక్షరాస్యత వైపు అడుగులు వేయాల్సిన పనిలేదని మహిళలను పక్కనపెట్టిన రోజుల్లో తన కలంతో అందరికీ సమాధానం చెప్పి రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి అని పేర్కొన్నారు. అనంతరం ఉద్దమర్రి కుమ్మర సంఘానికి తోచినంత సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇస్తున్న అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు నెల్లుట్ల యాదగిరి (మేడ్చల్ జిల్లా కుమ్మర సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ), కుమ్మర సంఘం అధ్యక్షులు నెల్లూట్ల వెంకటేష్, యువజన కుమ్మర సంఘం అధ్యక్షులు నెల్లుట్ల రామాంజనేయులు, మాజీ అధ్యక్షులు నెల్లుట్ల కరుణాకర్, సంఘం సభ్యులు నెల్లూట్ల శ్రీకాంత్, బాల్ రాజ్, భాస్కర్, కరుణాకర్, శివశంకర్, యాదాయ్య, భాగయ్య, బాలయ్య, మల్లేష్, ఆంజనేయులు, శ్రీరాములు, రవీందర్, సదానందం, ప్రవీణ్, కిరణ్, సిమెంట్ ఆంజనేయులు, ఉపేందర్, రామాంజనేయులు, మూడుచింతలపల్లి మండల కుమ్మర సంఘం మాజీ అధ్యక్షులు బల్‌రామ్, భాస్కర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



వర్చువల్ విధానంలో ముఖాముకికార్యక్రమంలో

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 13): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం- సూరజ్ జాతీయ పోర్టల్ లాంచ్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 523 జిల్లాలకు చెందిన వివిధ పథకాల లబ్ధిదారులతో దూరదర్శన్‌లో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ సంజయ్ కుమార్,ఎస్సి కార్పొరేషన్ ఈడీ బాలాజీ మున్సిపల్ కమిషనర్ సంబందిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారులు ఏ రంగంలో అయితే రుణాలు పొందారో తీసుకున్న రుణాలను వాటికి మాత్రమే ఖర్చు చేసి వచ్చిన ఆదాయంతో తిరిగి రుణాలు చెల్లించాలన్నారు. రుణాలు తిరిగి బ్యాంకులకు చెల్లించడం వల్ల లబ్ధిదారులకు మళ్ళీ రుణం తీసుకునే అవకాశం కల్పిస్తారన్నారు. అలాగే పీఎం సూరజ్ పోర్టల్ ద్వారా ప్రధానమంత్రి ఒక లక్ష రూపాయల వరకు లబ్ధిదారులకు ఎస్సీ, యస్‌టి, ఓబిసి, రుణ వితరణ చేయడం జరిగింది. సఫాయి కార్మికులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్డుల ద్వారా ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమా అందరి కార్మికులకు వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో రుణాలు పొందిన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్ట్, బ్యాంకర్లు, అధికారులు, కార్మికులు



కార్మికులకు హెల్త్‌కార్డులను అందజేస్తున్న దృశ్యం

# ఇనాం భూములు వెంచర్లు చేయవచ్చునా...?




కెశంపేట్, మేజర్ న్యూస్ (మార్చి 13): దళితులు గిరిజనులు వెనుకబడిన కులాలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్నారని ఆనాటి ప్రభుత్వా లు ఇనాం గైరాన్ లావని పట్టా భూములుగా ఎన్నో రకాలుగా పేదలకు ఆనాటి ప్రభుత్వాలు సాయ సహకారాలు అందించారు. గతంలో ఉన్న ప్రభుత్వం చట్టం లో ఉన్న లొసుగులని అడ్డం పెట్టుకొని కొంతమంది రియల్ మాఫియా వ్యాపారస్తులు ప్రజాప్రతినిధుల అండతో గైరాన్ లావాని, సీలింగ్, ఇనామ్, పొలాలకు అనుమతులు ఎలా ఇచ్చారని గ్రామాల ప్రజలు భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇనాం పొలాలు తీసుకున్న రైతులు చనిపోవడంతో వారి వారసులను బెదిరించి మాయమాటలు చెప్పి చట్టంలో లోసుగులను అడ్డం పెట్టుకొని ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారు. వెంచర్లుగా చేసి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. ఇనాం పొలం వారసులు ఏమి చేయలేని పరిస్థితిలో భూమి లేక ఉద్యోగాలు లేక కూలీ దొరకక అయోమయంలో పడ్డారు. వారి వారసులకు నయానా భయానా కొద్దిగా డబ్బులు ఇచ్చి ఇంతే నీకు రావలసిన డబ్బులు ఇంకేమీ లేవు అని చెప్పి 20 గుంటల భూమి ఉంటే పది గంటల భూమికి డబ్బులు ఇస్తాము 10 గంటలకు ఇవ్వము అని బెదిరింవులకు దిగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదిలి నిజాయితీగా విచారించి దళితుల భూమి ఇనాం భూమి లావణి భూమి. గైరాన్ భూమి ఏది అయినా దళితులకు గిరిజనులకు వెనుకబడిన కులాలకు వ్యవసా యం కోసం తిరిగి ఇప్పించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ ప్రభుత్వం

● ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) :సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా ప్రయాణం కొనసాగిస్తుందని ఓబీసీ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాలుగు లక్షల 50 వేల మందికి ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నట్లుగా క్యాబినెట్ భేటీలో ప్రకటించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు లబ్ధిదారులకు గ్రామ సభల్లో ఎంపిక చేస్తారని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు, 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్, యాదవ కురుమ కార్పొరేషన్, మున్నూరు కాపు కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్, పెరిక (పురగిరి క్షత్రియ) కార్పొరేషన్, లింగాయత్ కార్పొరేషన్, మేరా కార్పొరేషన్, గంగపుత్ర కార్పొరేషన్ ఆర్థికంగా వెనుకబడిన ఈబీసీల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు ఆర్య వైశ్య కార్పొరేషన్, రెడ్డి కార్పొరేషన్, మాదిగ, మాదిగ ఉప కులాల కార్పొరేషన్, మాల ఉప కులాల కార్పొరేషన్, కొమురం భీమ్ ఆదివాసి కార్పోరేషన్, సంత్ సేవాలాల్ లంబాడి కార్పోరేషన్, ఏకలవ్య కార్పొరేషన్, మహిళా సాధికారితలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగురోడ్డు చుట్టు మహిళా రైతు బజార్లు ఏర్పాటు, గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ (టైం స్కెల్) ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయాలు తీసుకోవడం పట్ల సీఎం రేవంత్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ : బొజ్జ వంశీదర్ రెడ్డి

● రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పక్కనబెట్టే కుట్ర నడుస్తుంది : బొజ్జ వంశీదర్ రెడ్డి

● అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని పత్రికాముఖంగా విజ్ఞప్తి



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) : ఉమ్మడి రాష్ట్రంలో నియంతృత్వ పోకడలు, అణిచివేతలకు ప్రజాస్వామ్య భావనలకు వ్యతిరేక దిశలో అనిచివేతలతో అధికార దుర్వినియోగం చేస్తూ వ్యవస్థలను చెరబట్టిన పరిస్థితులకు వ్యతిరేకంగా ఆరు దశాబ్దాల ఆంధ్రా పాలకుల చేతిలో వివక్షకు గురైన తెలంగాణ పౌర సమాజం పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పదేళ్ల కాలంలో ప్రజలను ప్రతిపక్ష పార్టీల నేతలను మరింత ఇబ్బందులకు గురిచేసిన బారాసా పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో గద్దె నెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఒకవైపు పాలనలో అవే గత ప్రభుత్వ పోకడలను కొనసాగిస్తూ మరోవైపు ప్రజలకిచ్చిన హామీలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించడం అటుంచి ప్రజలను తమ వైఫల్యాల నుండి దృష్టి మరల్చేలా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురి చేస్తూ వారికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను పక్కనబెట్టే కుట్ర నడుస్తుందని బిజెపి యువ నాయకుడు బొజ్జ వంశీదర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కుల గురించి చెప్పిన సుద్దులు మరచి ఇప్పుడు అదే గత దుస్సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఓడిన కాంగ్రెస్ నేతల ద్వారా పాలనను కొనసాగించడం నీచమని విమర్శించారు.

మొదట దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జీ పేరుతో నిధుల జీఓ విడుదల తరువాత కామారెడ్డిలో షబ్బీర్ అలీతో ప్రారంభోత్సవాలు, నిన్నటికి నిన్న మేడ్చల్ లో నిధుల జీవోలను కాంగ్రెస్ పార్టీ నేత తోటకూర జంగయ్య చేత అదే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకు అందజేయడం వంటి రాజరికపు పోకడలుగా భావించాల్సి ఉంటుంది అని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల చురుకైన భాగ˘స్వామ్యంతోనే ప్రజలకు మెరుగైన పాలన అందివ్వడం ద్వారా ప్రజల ఆదరాభి మానాలను పొందాలి తప్పించి ఇటువంటి నియంతృత్వ పోకడలతో కాదన్నారు. ఇప్పటికైనా ఇటువంటి అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## గురుకుల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైర్‌ను ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు డా. కోవ లక్ష్మణ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 13):రాజ్యసభ సభ్యులు డా.కోవ లక్ష్మణ్ ఘట్‌కేసర్ పట్టణంలో బుధవారం పర్యటించారు. గేల్ సంస్థ సిఎస్ఆర్ నిధులు రూ. 75 లక్షలతో గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైర్, ప్రభుత్వ ఆస్పత్రికి అందించిన పరికరాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, కౌన్సిలర్‌లు శశికళ, అంజి, జహంగీర్, రవీందర్, గేల్ సంస్థ ప్రతినిధులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు పట్ల బొక్క సత్తిరెడ్డి హర్షం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి,13): తెలంగాణలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రెడ్డి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బొక్క సత్తిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ యావత్ తెలంగాణ రెడ్డి కుటుంబాలకు సంతోషకరమైన విషయమన్నారు. గత ప్రభుత్వం 2018 మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ ను విస్మరించిందని, రెడ్లకు తీరని అన్యాయం, మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వందరోజులలోపే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. పేద రెడ్లు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు.దీనికోసం గత ఎనిమిదేళ్లగా అలుపెరుగని పోరాటం, కృషి చేసిన ప్రతి రెడ్డి బిడ్డకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన చీర్ల దయానంద్ యాదవ్



శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన చీర్ల దయానంద్ యాదవ్, నాయకులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) :ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్, పలువురు నాయకులు బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మేడ్చల్ లో రాజకీయ పరిస్థితులపై సదరు నాయకులను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు పలు విషయాలపై శంభీపూర్ రాజుతో మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చించారు. శంభీపూర్ రాజును కలిసిన వారిలో మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, గౌడవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి, కుర్మ సంఘం అధ్యక్షులు ఒగ్గు శంకర్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం బాధాకరం

**: రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి ఆంజనేయులు**

మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13):

రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన 16 బీసీ ఫెడరేషన్లలో రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలలో రజక ఫెడరేషన్ అంశంపై చర్చించకపోవడం మనసు కలచివేసిందని అన్నారు. రజక ఫెడరేషన్ కోసం తాము ఎన్నో ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేయగా ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి మా యొక్క పోరాటాలపై స్పందించి రజక ఫెడరేషన్ ప్రకటన చేసి రజక ఫెడరేషన్ కు చైర్మన్, డైరెక్టర్లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సైతం 9 సంవత్సరాలు రజక ఫెడరేషన్ ప్రకటన చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రజక ఫెడరేషన్ ఏర్పాటు చేస్తారని ఎదురుచూశాం కానీ నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రజక ఫెడరేషన్ ప్రకటించకపోవడం చాలా నిరాశకు గురిచేసిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచన చేసి రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

# గృహిణి అదృశ్యం



అదృశ్యమైన స్నేహలత (ఫైల్)

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మార్చి 13) : అనుమానాస్పద స్థితిలో ఓ గృహిణి అదృశ్యమైన ఘటన పోచారం ఐటిసి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటిసి ఇన్ స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాలు... పోలీసు స్టేషన్ పరిధి జోడిమెట్లలోని వైష్ణవి డీలక్స్ గర్ల్స్ హాస్టల్‌లో కాకినాడ చెందిన సుబ్రహ్మణ్యం స్నేహలత(24) దంపతులు నివాసం ఉంటు వంట పని చేస్తుంటారు. గత నెల 26న భర్త సుబ్రహ్మణ్యం కాకినాడలోని బంధువుల పెళ్లికి వెళ్ళుదామని భార్యకు చెప్పగా నిరాకరించి ఇక్కడే ఉంటానని మొండికేయడంతో ఒక్కడే వెళ్ళాడు. ఈ నెల 2న తిరిగి వచ్చేవరకు భార్య కనిపించకపోవడంతో హాస్టల్ యజమానిని అడిగాడు. గత నెల 28న చెప్పకుండా వెళ్ళిపోయిందని బదులివ్వడంతో బంధుమిత్రులు, స్థానికంగా వెతికాడు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో పోచారం ఐటిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భర్త సుబ్రహ్మణ్యం ఫిర్యాదుతో అదృశ్యం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కింగ్ కోటి జిల్లా ఆసుపత్రిని వేధిస్తున్న మురుగు సమస్య

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :

జిహెచ్ఎంసి మొద్దు నిద్ర కారణంగా కింగ్ కోటి జిల్లా ప్రజాసుపత్రి మురుగు సమస్యతో సతమతమవుతుంది. పరిశుభ్రంగా ఉండాల్సిన ఆసుపత్రి పరిసరాలు మురుగునీరుతో నిండిపోతుంది. రెండు డివిజన్ల సరిహద్దుల్లో ఆసుపత్రి ఉండడంతో, నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు పలువురు తెలిపారు.

ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్నాథ్ జిహెచ్ఎంసి అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని తెలిసింది. సివరేజ్ అధికారులు రావడం, తాత్కాలిక చర్యలు చేపట్టడం తిరిగి యధా పరిస్థితి నెలకొనడం గత కొన్ని నెలలుగా జరుగుతుంది. వానాకాలంలో పొంగాల్సిన డ్రైనేజ్ మండే ఎండల్లో పొంగిపొర్లడం రోగులను సైతం విస్తూగొలువుతుంది.

నగరంలో పేరు ఉన్న ఆసుపత్రి కావడంతో ప్రతిరోజు రోగులు 200 – 3000 మంది వస్తుంటారు.

అందులో వృాఎద్దులు,పిల్ల తల్లులు, వికలాంగులు, గర్భిణీ మహిళలు ఉంటుంటారు. వీరంతా ఆసుపత్రిలోకి వెళ్లాలంటే విషమ పరీక్షల మురుగు నీటి సమస్య నిలిచింది. జిహెచ్ఎంసి అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపిస్తే బాగుంటుందని పలువురు తెలిపారు.

# అధికారికంగా సెప్టెంబర్ 17

## - హర్షం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 13): సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా మోడీ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 90ఏళ్ల సుధీర్ఘ పోరాటం తర్వాత 15 ఆగస్టు 1947లో దేశానికి స్వాతంత్రం వచ్చిందని, కానీ రజాకర్ల పాలనలో తెలంగాణ ప్రజలపై విచక్షణ రహిత్యంగా దాడులు జరిపారని, ఎంతో మంది ప్రజలు, పోరాట యోధులు అమరులయ్యారన్నారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించినప్పట్టికీ రాజకీయంగా అమలు చేయలేకపోయారని, నేడు మోడీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు.

# శుద్ధమైన నీటితో అనారోగ్య సమస్యలకు చెక్

## - చేవెళ్ల బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి

హైదరాబాద్,మేజర్ న్యూస్: శుద్ధమైన నీటిని తాగడం వల్ల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో వరల్డ్ కినెక్ట్ కార్పొరేషన్ సీపీడబ్ల్యు ఫౌండేషన్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ సెంటర్ను ఆయన ప్రారంభించి అనంతరం డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాచి, చల్లార్చిన నీటిని తాగడం మంచిదన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం మూడు నాలుగు లీటర్ల నీరు తాగడం అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సర్పంచ్ ఎస్ సుహాసిని సత్యనారాయణ, ఉప సర్పంచ్ గుడికాడి గోపాల్, కందూరి శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, మల్లారెడ్డి, సార వెంకటేష్, చంద్ర శేఖర్, వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్, శంకరయ్య, ముసిలయ్య, నర్సింలు గౌడ్, ప్రవీణ్, శ్రీధర్ ఇతర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంపంగి గ్రూపు చైర్మన్ డాక్టర్ రమేశ్‌కు అరుదైన గౌరవం

హైదరాబాద్,మేజర్ న్యూస్: సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డాక్టర్ రమేశ్ సంపంగి కి అరుదైన గౌరవం లభించింది. ఘనా దేశానికి చెందిన ప్రతిష్టాత్మక మైల్స్ లీడర్ షిప్ యూనివర్సిటీ తనకు పర్యావరణం,ప్రజాసేవ రంగాల్లో గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఆఫ్రికా దేశమైన ఘనా లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ రమేశ్ తన డాక్టరేట్ ను అందుకున్నారు.ఇది నా జీవితంలోనే అత్యున్నత, అరుదైన పురస్కారంగా భావిస్తున్నట్లు డాక్టర్ రమేశ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో దేశాల నుంచి అనేక పురస్కారాలు అందుకున్న ఆయన ఈ డాక్టరేట్ ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నట్లు చెప్పారు. మైల్స్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న వారిలో మన దేశం నుంచి డాక్టర్ సంపంగి రమేశ్ 26వ వ్యక్తి కావడం విశేషం.ఆయన హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, ప్రకృతి వ్యవసాయం, నిర్మాణం, బయో ఫార్మింగ్ రంగాల్లో సంచలనాలు సృష్టిస్తున్న సంపంగి గ్రూప్ చైర్మన్.ప్రకృతిని అమితంగా ప్రేమించే డాక్టర్ సంపంగి రమేశ్ రియల్ ఎస్టేట్ రంగాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఖర్జూరా పంటను హైదరాబాద్ లో పండించి విజయం సాధించారు. హైదరాబాద్ శివారు నారాయణ ఖేడ్ లోని 300 ఎకరాల వెంచర్ లో ఆర్గానిక్ ఖర్జూరా పండించి వాటిని అమ్మడం ద్వారా వచ్చిన లాభాల్ని వెంచర్ లో కొనుగోలుచేసిన వారికి అందజేయడం ఆయన ప్రత్యేకత. 1987లో వరంగల్ లో జన్మించిన డాక్టర్ రమేశ్ సంపంగి నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. చదువులో ఎప్పుడూ టాప్ లో ఉండేవాడు.అయితే తన 15వ ఏట తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని తానే మోయాల్సి వచ్చింది..చేతిలో 150 రూపాయలతో వరంగల్ నుంచి హైదరాబాద్ చేరుకున్న రమేశ్ ఈ రోజు ఈ స్థితికి చేరుకోవడానికి పడ్డ కష్టం అనితర సాధ్యం.నిర్మాణాల పర్యవేక్షణ మొదలు బ్యాంకింక్.రియల్ ఎస్టేట్ ఇలా ఎన్నో రంగాల్లో పని చేశారు.రెండు దశాబ్దాల అపార అనుభవం గడించాక లక్ష్మణుడులాంటి తమ్ముడు సురేష్ సంపంగితో కలిసి ఈ సంపంగి గ్రూపును ఏర్పాటు చేశారు.

# 2 కిలలో గంజాయి స్వాధీనం

## ఇద్దరు జార్ఖండ్ యువకులు అరెస్ట్



కందుకూరు, మేజర్ న్యూస్ ( మార్చి 13): కందుకూరు మండల కేంద్రంలో 2.300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులు అదుపులోకి తీసుకున్న కందుకూరు పోలీసులు. వివరాలలోకి వెళ్తే జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ మిరాజ్ అన్సారి 27 సంవత్సరాలు, మహ మ్మద్ షాబుద్దీన్ అన్సారి 26 సంవత్సరాలు ఇద్దరు జార్ఖండ్ రాష్ట్రం నుండి కందుకూరుకు కూలీ పనుల నిమిత్తం వచ్చి జీవనం కొన సాగిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జార్ఖండ్ రాష్ట్రం నుండి 2 కేజీల 300 గ్రాముల గంజాయిని ఈ నెల 10 తేది ఆదివారం నాడు తీసుకవచ్చి 12 తేది మంగళవారం సాయంత్రం 5 గంటలకు కందుకూరు మండల కేంద్రంలోని హైటెక్ దాబా ఎదురుగా విక్రయిస్తుండగా కందుకూరు పోలీసులకు అనుమానం వచ్చి యువకులు అదుపులోకి తీసుకోగా వారు వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారి వద్దనుండి గంజాయి, రెండు సెల్‌పోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు రిజస్టర్ చేసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మక్బుల్ జానీ తెలిపారు.

# జర్నలిస్టుల అరెస్ట్

## - వీడిన నీరటి రవి మృతి కేసు - ఇద్దరు రిపోర్టర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13) : ఇటీవల సంచలనం సృష్టించిన టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవి (35) మృతి కేసు వీడింది. ఆర్థిక ఇబ్బందులు, రిపోర్టర్ల వేధింపులతో మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ విషయంపై బుధవారం నార్సింగి ఏసీపీ కార్యాలయంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, నార్సింగి రమణగౌడ్, మోకిలా సీఐ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవి, జీఎస్ఎస్ ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా మనీ సర్కులేషన్ అనే స్కీంను గత కొంతకాలంగా చేయించాడు. జీఎస్ఎన్ ఫౌండేషన్‌కు చెందిన తిరుపతిరావు అనే వ్యక్తికి దీని ద్వారా వచ్చే డబ్బులు తిరిగి చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నాడు. ఈ స్కీం విషయం తెలుసుకున్న శంకర్‌పల్లికి చెందిన ఐదుగురు విలేకర్ల నీరటి రవిని కలిసి తమకు రూ.25 లక్షలు డబ్బులు చెల్లించాలని, లేని యెడల తమ పత్రికల్లో ప్రచురిస్తామని బెదిరించారు. ఈ విషయంపై రవి రూపాయలు రూ.10 లక్షల ఒప్పందం చేసుకొని తన భార్య పుస్తెల తాడు అమ్మి రూపాయలు రెండున్నర లక్షలు చెల్లించాడు. ఆర్థిక ఇబ్బందులు, రిపోర్టల్ల వేధింపులు తట్టుకోలేక రవి తన ముగ్గురు కొడుకులను హత్య చేసి తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈవిషయంపై రవి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు గత వారం రోజులుగా దర్యాప్తు నిర్వహించి ఐదుగురు ఐదుగురు రిపోర్టలు ఏబీఎస్ శ్రీనివాస్, ఈనాడు శ్రీనివాస్, వార్త శ్రీనివాస్, సాక్షి ప్రవీణ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్లపై కేసునమోదు చేశామని, ఇందులో సాక్షి ప్రవీణ్, వార్తా శ్రీనివాస్‌రెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మిగతా పరారీలో ఉన్న ముగ్గురు వ్యక్తులను త్వరలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.

# బస్ షెల్టర్ నిర్మాణ పనులకు శ్రీకారం



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 13): మండలం లోని కొత్వాల్ చెర్వు తండా గ్రామ పంచాయతీ పరిధిలో మోడల్ స్కూల్ మహేశ్వరం దగ్గర విప్రో కమాన్ ఎదురుగా మెయిన్ రోడ్డు ప్రక్కన మండల నిధులు 2 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణా పనుల కు బుధ వారం ఇన్చార్జి ఎంపిపి సునీత అంధ్యనాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బస్ షెల్టర్ ఏర్పాటుతో మోడల్ స్కూల్ విద్యార్థులకు,టీచర్లకు , కేసి తండా గ్రామ ప్రజలకు సౌకర్యంగా వుంటుందని ఇంచార్జ్ ఎంపీపీ సునీతా అంధ్యానాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జె.భద్రు నాయక్, మున్య నాయక్ ,శంకర్ నాయక్,రాము నాయక్, మాజీ వార్డ్ మెంబెర్స్,లాలూ నాయక్,నాయకులు అశోక్ కుమార్, రవికుమార్ నాయక్ ,గోపాల్ , రెడ్య నాయక్ రవి, రమేష్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు

## - సన్మానించిన గ్రామస్తులు - రేపటి విద్యార్థులకు ఆదర్శం కావాలి : శ్రీశైలం గౌడ్





కేశంపేట్ మేజర్ న్యూస్(మార్చ్ 13): మండల పరిధిలో లేమామిడి గ్రామానికి చెందిన మహిళలు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన... కల్పన, స్మ్మ, లక్ష్మీదేవి, హస్రా, అనిత, సుమలత, చందన, వీరికి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించిన గ్రామస్తులు, తల్లిదండ్రులు మిఠాయి తినిపించారు, మరియు తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, గోగు వెంకట్ నారాయణరెడ్డి, శశివర్ధన్ రెడ్డి, మన్మథ రెడ్డి, జాంగిర్. ఏ ప్రకాష్ గౌడ్,ఏ శ్రీనివాస్ గౌడ్, పి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గూడెం రాజు, మన్నాథ్ రెడ్డి, డి.ఎస్.పి రమేష్, జయపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, లచ్చు నాయక్, పాండు, గోపాల్, ఏ రాకేష్ గౌడ్, తాహెర్, తదితరులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ఒకే గ్రామం నుండి 7 మంది మహిళా విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలను ఎంపిక కావడం ఎంతో ఆనందకరమైన విషయమని వీళ్ళని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థి విద్యార్థులను కూడా ప్రభుత్వం ఉద్యోగాలు సాధించాలని రేపటి తరం పిల్లలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. పేదలకు సాయ సహకారాలు అందించాలని అన్నారు. గ్రామానికి మంచి పేరు అఖ్యాతలు తేవాలని అన్నారు. విది నిర్వహణలో అవినీతికి వ్యతిరేకంగా ఉండాలని రాబోయే తనానికి స్ఫూర్తిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని కోరారు. గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు గుర్తింపు తేవాలని మరి కోరారు.

# ప్రజ్ఞ ఆస్పత్రిలో పసికందు మృతి

- రక్త ప్రసరణ ఆగి ఊపిరాడకుండా చనిపోయింది : డాక్టర్ సరళ
- ప్రయివేటులో తగ్గిన ప్రసవాలు
- పరీక్షల పేరుతో దోపిడీ
- స్కానింగ్కు వచ్చిన వారే టార్గెట్
- మాయమాటలు చెప్పి సీజేరియన్లు చేస్తున్న వైనం
- నిర్లక్ష్యంతో ఆపరేషన్....శిశువు మృతి : పసికందు తండ్రి శ్రీకాంత్
- తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ




మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 13) : నిరుపేద కుటుంబాలకు చెందిన గర్భిణుల ప్రసవం సమయంలో ప్రయివేటు ఆస్పత్రుల్లో చేరి డబ్బులు చెల్లించేందుకు తీవ్ర ఇబ్బందులు పడున్నారని గ్రహించిన గత రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్టు పథకాన్ని తీసుకొచ్చింది. అనుకున్నదే తడవుగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో దీనిని అమలు చేశారు. అన్ని వర్గాల వారికి ఇది అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరుగుతూ వచ్చింది. దీంతో ప్రయివేటు ఆస్పత్రుల్లో డెలివరీలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ఇలా అయితే తమ భవిష్యత్ ఏమవుతుందో అని గ్రహించిన ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యాలు కొత్తదందాకు తెరతీశాయి. స్కానింగ్ కోసం ప్రయివేటు ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు రిపోర్టులో వచ్చిన విషయాన్ని ఉన్నది ఉన్నట్టుగా చెప్పకుండా మార్చి చెబుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తద్వారా కడుపులో బిడ్డ తల వాచింది, అనారోగ్యంగా ఉంది, బరువు తక్కువగా ఉంది ఇలా రకరకాల కారణాలు చెబుతూ తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తూ నెలలు పూర్తిగా నిండకముందే ఆపరేషన్లకు పూనుకుంటున్నారు. అందుకు ముందే వారు కొన్ని స్కానింగ్ సెంటర్లను ఎంచుకుని పలనా స్కానింగ్ సెంటర్ కు వెళ్లండని చెప్పడం ఆ స్కానింగ్ సెంటర్ వారు ఇచ్చిన స్కానింగ్ రిపోర్టులు తీసుకుని సదరు ఆస్పత్రి వైద్యులను సంప్రదిస్తే పర్లేదమ్మ మీ బిడ్డ బాగానే ఉన్నాడు కానీ గర్భంలో బిడ్డ తలపైకి ఉంది కిందికి తిరగడం లేదని మరో మూడు గంటలు సమయం ఇస్తాము లేదంటే ఆపరేషన్ చేస్తామని ఒకవేళ ఆపరేషన్ చెప్పిన సమయానికి చేయకుంటే బిడ్డకు ప్రమాదం ఉంటుందని లేదా తల్లి



సంకీర్తనతో రీల్స్ చేయిస్తున్న డాక్టర్ సరళ

బిడ్డకు ప్రమాదం కల్గవచ్చు అని భయపెట్టి మరి సిజేరియన్లు చేస్తున్నారు. ఇలాంటివి ఇప్పుడిప్పుడే బహిర్గతమవుతున్నా రాబోయే రోజుల్లో పుట్టిన బిడ్డకు ప్రాణగండం తప్పదనే సదరు వైద్యాధికారుల్లోనే వ్యక్తమవుతోందని సమాచారం. ఇప్పటికైనా వైద్యశాఖాధికారులాపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రానురాను శిశుమరణాల రేటు పెరిగే అవకాశం లేకపోలేదు.


ప్రజ్ఞ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మృతి చెందిన చిన్నారి

**ప్రజ్ఞ ఆస్పత్రిలో పసికందు మృతి :**


మృతిచెందిన పసికందు తండ్రి శ్రీకాంత్

వైద్యుల నిర్లక్ష్యంతో అప్పుడే పుట్టిన చిన్నారి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పట్టణంలోని ప్రజ్ఞ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ పట్టణానికి చెందిన సంకీర్తన అనే మహిళ గర్భం దాల్చిన మొదటి నెల నుంచి గత తొమ్మిది నెలలుగా ప్రజ్ఞ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంది. తొమ్మిది నెలలు నిండడంతో సోమవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు సాధారణ డెలివరీ చేస్తామని చెప్పారు. కాగా మధ్యాహ్నం మంగళవారం మూడు గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు ఎక్కువై ప్రసవమైన నిమిషం వ్యవధిలోనే పుట్టిన శిశువు చనిపోయిందని సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యుల నిర్లక్ష్యం వల్లే ముక్కుపచ్చలారని తన పాప చనిపోయిందని పసికందు తండ్రి శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు ఏ సమస్య వల్ల తన పాప చనిపోయిందో గుర్తించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స చేసే సమయంలో జూనియర్ డాక్టర్లు మాత్రమే ఉన్నారని సీనియర్ గైనకాలజిస్ట్ అందుబాటులో లేరని బాధితులు ఆరోపించారు. ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పేషెంట్లను గాలికి వదిలేసి ఇన్స్టాగ్రామ్లో వీడియోలు చేస్తూ టైం పాస్ చేస్తున్నారని వాపోయారు. ప్రజ్ఞ ఆస్పత్రిలో పసికందు మృతిపై స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణను వివరణ కోరగా పసికందు తల్లిదండ్రులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఫిర్యాదు చేస్తే సదరు ఆసుపత్రి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పరీక్షల పేరుతో దోపిడీ :**

గత ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం చేయించుకున్న గర్భిణులకు కేసీఆర్ కిట్ ఇచ్చేవారు. మగబిడ్డ పుడితే రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు ప్రోత్సాహకం అందించాలని గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగి, ప్రయివేటు ఆస్పత్రులకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో ప్రయివేటు ఆస్పత్రుల యాజమాన్యాలు ముందస్తు ప్రణాళికతో అల్ట్రాసౌండ్ స్కానింగ్, వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులతో అనేక మాయమాటలు చెబుతున్నారు. కేసీఆర్ కిట్ కోసం ప్రభుత్వాస్పత్రికి వెళ్తే ఆలస్యమౌతుందని, బిడ్డ ఉమ్మ నీరు మింగిందని, పిండంలో నీరు తక్కువగా ఉందని తదితర విషయాలతో వారిని భయపెట్టి సిజేరియన్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. కానీ నెలలు నిండకుండా బిడ్డను బయటకు తీస్తే ఆ బిడ్డ వాతావరణాన్ని తట్టుకోలేని పరిస్థితి ఉంటుందని చెప్పడం లేదు. ఆ బిడ్డకు అదనపు పరీక్షల పేరుతో మరోసారి దోపిడి చేస్తున్నారు. దోపిడీ మాట అటుంచితే కొద్ది రోజుల్లోనే ఆ పసికందును శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులు వచ్చే ప్రమాదం లేకపోలేదని సీనియర్ వైద్యాధికారులు తెలుపుతున్నారు.

**ఆర్ఎంపీలకు ఏజెంట్ల ద్వారా నెల నెలా మామూళ్లు..:**

కొన్ని గ్రామాల్లో ఆస్పత్రుల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీలకు మీకు ఇంత ఇస్తాం.. మా ఆస్పత్రికి ప్రసవం కోసం వచ్చిన వారిని పంపండి అని డీల్ మాట్లాడుకుంటున్నారు. దీంతో ఆర్ఎంపీ వద్దకు వచ్చిన రోగులను పలానా ఆస్పత్రికి వెళ్లు బాగా చూస్తారమ్మా అని సలహాలు ఇవ్వడమే కాకుండా ప్రిస్క్రిప్షన్ రాసిస్తున్నారు.. వారు చెప్పింది నిజమేనని నమ్మిన ప్రజలు ప్రయివేటు ఆస్పత్రులకు వెళుతున్నారు. ఫలానా ఆస్పత్రిని నుంచి రోగి వచ్చాడు అని తెలియగానే ఒప్పుకున్న పర్సంటేజీని ఎవరికీ తెలియకుండా కవర్లలో పెట్టి డబ్బులు పంపుతున్నారని పలువురు తెలుపుతున్నారు.

**రక్త ప్రసరణ ఆగి ఊపిరాడకుండా చనిపోయింది : డాక్టర్ సరళ**

ఇదే విషయమై డాక్టర్ సరళని విలేకరులు వివరణ కోరగా


వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ సరళ

నార్మల్ డెలివరీ చేసే సమయంలో పాప మెడకు పేగు చుట్టుకొని రక్త ప్రసరణ ఆగి ఊపిరాడకుండా చనిపోయిందని వివరణ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు నార్మల్ డెలివరీ జరిగే సమయంలో చాలా అరుదుగా జరుగుతాయని తెలిపారు. ఈ మాటలు విన్న పలువురు ఈ విషయం తెలిసిన పిల్లలను ఎలా కాపాడాలో తెలియని వైద్యులు వైద్య వృత్తిలో కొనసాగుతూ లక్షల రూపాయలు వసూలు చేయడమే కాకుండా పసికందు మృతి చెందిన సానుభూతి లేని సదరు వైద్యురాలు సరళ బుధవారం ఉదయం డిచార్జ్ సమయంలో రూ.35 వేలు ఫీజు కట్టండి అనడం సిగ్గుచేటు.

(నోట్ : ప్రజ్ఞ ఆస్పత్రిలో స్టాప్ను వేధించిన డాక్టర్ సరళ భర్త రవికుమార్, గతంలో జరిగిన మరిన్ని సంఘటనలతో నేడు మరో కథనం)

# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్ కాలనీలోనీ శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సహిత గణపతి ,సూర్య ,అంబిక భవాని ,శంకర స్వామి వార్ల ఆలయంలో చతుర్ధ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు సోమవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపించారు. రెండవ రోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉ 8గంలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకము, అమ్మవారికి అభిషేకము, చండీహోమము మండప పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణము, శాంతి మండప పూజలు, నీరాజన, మంత్ర పుష్పాదులు, చతుర్వేద స్వస్తి, తీర్ధ ప్రసాద వితరణ తో పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా వీక్షించారు. 13బుధవారం ఉ8-00 గంలకు 108 కలశాలతో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకము, మహా సుదర్శన సహిత లక్ష్మీ నారాయణ మూలమంత్ర సహిత నారాయణ శ్రీ సూక్త భూసూక్త హోమములు, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనము, పండిత సత్కారము మండప పూజలుసా 5.00 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవముగా అశేష భక్త జనావళి మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకమండలి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీ వాసులు విష్ణువర్ధన్ రెడ్డి రవీందర్ కుమార్ సుధాకర్ రెడ్డి కొండల్ శేఖర్ రెడ్డి హనుమప్రసాద్ వెంకట్ రెడ్డి తదితరులు.

# పేదలకు ఆర్థిక సహాయం-సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తోంది -కదిరవన్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః

పేద ప్రజలకు ఆర్థిక సహాయం,వారి ఇతర సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. కదిరవన్ అన్నారు. బుధవారం ఏస్సీ,ఎస్టీ,ఓ.బి.సి. పేదల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన పి.ఎం. సూరజ్ పోర్టల్ను నరేంద్ర మోడి వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కొత్తపేట్లోని సురభి ఏలైట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టరు సామాజీక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ పునీత్ గార్గ్,వివిధ శాఖల అధికారులతోకల్సి తిలకించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,జిల్లా యంత్రాంగం పేదలకు ఆర్థిక సహాయం,ఇతర సమస్యల పరిష్కారానికి సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం. కృష్ణన్,యు.బి.ఐ. జనరల్ మేనేజర్ రఘునాథ్రెడ్డి, ఎల్.డి.ఎం. జి.ఎం. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.